GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 15-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# స్థిరంగా రిజిస్ట్రేషన్ల ఆదాయం

- గత ఏడాది కంటే స్వల్పంగా పెంపుదల
- తగ్గిన డాక్యుమెంట్లు, కలిసి వచ్చిన ఎల్ఆర్ఎస్
- మందకొడిగా రియల్ వ్యాపారం
- ఈ ఆర్థిక సంవత్సరంలో పుంజుకునే అవకాశం

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం స్థిరంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25 ఆర్థిక సంవత్సరంలో అదనంగా రూ.7కోట్లు మాత్రమే సమకూరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.41 2,37,19,250 ఆదాయం రాగా, 2024- 25 ఆర్థిక సంవత్సరంలో మార్చి చివరి నాటికి రూ.419,49,18,168 సమకూరాయి. ప్రభు త్వ ఖజానాకు ఆదాయం పెరగపోయినా, గతంతో పోలిస్తే ఆదాయం మాత్రం నిలకడగా ఉంది.నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

2లో

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్

- రెవెన్యూ ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంచిన సీఎం ప్రసంగం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్కి ట్రెసా కృతజ్ఞతలు
- ప్రభుత్వం మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొత్త రెవెన్యూ అర్ ఓ అర్ చట్టం-భూభారతి పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ నుండి మండల గిర్దావర్ వరకు రాష్ట్రం నుండి వివిధ జిల్లాల నుండి వచ్చిన రెవెన్యూ అధికారుల సమక్షంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కొత్త రెవెన్యూ చట్టం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మంచి జరిగితే ప్రభుత్వానిది చెడు జరిగితే రెవెన్యూ అధికారులదిగా ప్రచారం చేసి

2లో

# బడుగుల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి మరువలేనిది : పసునూరి బిక్షపతి చారి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మీరు పెట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా, జిల్లెలగూడ, అంబేద్కర్ విగ్రహం, మీర్ పేట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహాల వద్ద బీజెపి నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షపతి చారి మాట్లాడుతు రాజ్యాంగం అంటే ఒక పుస్తకం కాదని మన బతుకులు మార్చే గ్రంథం అంటూ ఎన్నో కష్టాలను అవమానాలను ఎదుర్కొని సమాజంలో అసమానతలను రూపుమాపి అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞాన జ్యోతులు వెలిగించి ఓటు అనే ఆయుధాన్ని మనకిచ్చి రిజర్వేషన్లను కల్పించి చదువుతోనే సమాజ మార్పు జరుగుతుందని యువతను మేల్కొలిపిన మహానుభావుడు వారి చూపుడు వేలుతో జ్ఞానం వైపు దారి చూపెడుతూ మనందరికి స్వేచ్ఛా వాయువుని అందించిన మేధావి మనమంతా భారతీయులమని కుల మత జాతి వర్ణాలకు తావులేని భారతావనిలో నా ప్రజలు జీవించాలని కోరుకున్న గొప్ప తత్వవేత్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్

(మొదటి పేజీ తరువాయి)

ధరణి పోర్టల్ తీసుకొచ్చి ప్రజల ముందు రెవెన్యూ అధికారులను దోషులుగా చిత్రీకరించారని పట్టపగలే ఒక మహిళా తహసీల్దార్ ను కాల్చి చంపే భయనక పరిస్థితులు తీసుకొచ్చారని మా ప్రజా ప్రభుత్వ విధానం అదికాదని మేము చేసే పటిష్టమైన చట్టాలను అమలు చేసే బాధ్యత రెవెన్యూ అధికారులదని వారిని సంపూర్ణంగా నమ్ముతున్నామని ప్రజలకు మంచిగా రెవెన్యూ సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని, తెలంగాణ ఉద్యమంలో గురుతర బాధ్యత పోషించిన రెవెన్యూ ఉద్యోగులు తెలంగాణ రైతులకు నాణ్యమైన సేవలు అందించడం పెద్ద కష్టం కాదని సీఎం తెలిపారు. సీఎం ప్రసంగానికి సభ అంత చప్పట్లతో మార్మోగింది. అంతకు ముందు రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ భూభారతి చట్టం పటిష్టంగా అమలు చేయాలని రైతులకు, ప్రజలకు మేలైన, మెరుగైన సేవలు అందించాలని కోరారు. అనంతరం ట్రెసా ప్రతినిధులు ముఖ్యమంత్రి గారిని కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తహసీల్దార్ల ఎన్నికల బదిలీలు చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు రియాజుద్దీన్, ఉపాధ్యక్షులు కె. నిరంజన్ రావు, సి .ఎల్ .బి శాస్త్రి, ట్రెసా ప్రతినిధులు రమన్ రెడ్డి, కృష్ణయ్య, సుధాకర్, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి

**మోడీజీ హాయంలోనే అంబెడ్కర్ కు అరుదైన గౌరవం..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** పెగడపెల్లి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ గొప్ప జాతీయవాది అని నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారత రాజ్యాంగంలో 370 ఆర్టికల్ మరియు లౌకికవాదం అనే అంశాలను పొందుపరచాలని కోరినప్పుడు అది జాతీయ సమైక్యతకు భంగం కలిగిస్తుందని ముందే ఉహించి తిరస్కరించిన గొప్ప జాతీయవాదని అన్నారు. కానీ కొంతమంది లౌకికవాదం ముసుగులో అంబేద్కర్ ను అవమానిస్తున్నారని అన్నారు. అంబెడ్కర్ అప్పటి ప్రధాని నెహ్రూతో విభేదించడం వల్లనే 1952 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నెహ్రూ అంబెడ్కర్ గారికి కాంగెస్ టికెట్ ఇవ్వకుండా తన ఇంట్లో పని మనిషిని పోటీకి దింపి వ్యతిరేక ప్రచారం చేసి అంబెడ్కర్ ను ఒడిస్తే అంబెడ్కర్ లాంటి మేధావులు చట్టసభల్లో అవసరం అని భావించిన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ మద్దతుతో రాజ్యసభకు పంపించింది అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలంటూ అంబెడ్కర్ ను అవమానించారని అన్నారు. అందుకే కాంగ్రెస్ బిఆరెస్ పార్టీలకు అంబెడ్కర్ గురించి మాట్లాడే నైతికహక్కు లేదన్నారు. 2014 సంవత్సరంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాతనే అంబెడ్కర్ గారి చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్ లో ఆవిష్కరించారని వారు పుట్టిన, చదివిన, మరణించిన తదితర అయిదు ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది అరుదైన గౌరవం ఇచ్చారని అన్నారు. అంతేకాకుండా అంబెడ్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి చేత ఆమోదింపజేసిన ఘనత మోడీగారిదేనని అన్నారు. అంబెడ్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా పాటిస్తూ రాజ్యాంగ బద్ధమైన పరిపాలనా అందిస్తున్నారని అందుకే రాజ్యాంగానికి లోబడి 370 ఆర్టికల్ ట్రిపుల్ తలాక్ లాంటివి నిషేధించి పెద్దనోట్లు రద్దుచేసి తీవ్రవాదాన్ని మట్టు బెట్టారని అన్నారు. 1949 నవంబర్ 26న భారత పార్లమెంట్ చేత ఆమోదించబడి 1950 జనవరి 26 రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది కాబట్టి నవంబర్ 26రోజును భారత జాతీయ రాజ్యాంగ దినోత్సవంగా 2015లో బీజేపీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అంబేద్కర్ కు అరుదైన గౌరవం ఇచ్చిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైనా తెలంగాణ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి ఏనాడు అంబేద్కర్ చిత్రపటానికి కనీసం దండవేసి దండం పెట్టిన పాపానా పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల మెప్పు కోసం తెచ్చిన వక్ఫ బోర్డు చట్టం అంబెడ్కర్ రాసిన రాజ్యాంగంలో లేదని అందుకే వక్ఫ బోర్డు చట్టానికి సవరణ చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంబెడ్కర్ అంటే గిట్టదు కాబట్టే 1993లో భారతరత్న ప్రకటించి ఇవ్వకుంటే మోడీజీ ప్రధాని అయ్యాకే భారతరత్న అందజేసి అంబెడ్కర్ గౌరవాన్ని కాపాడరని అన్నారు. అడుగడుగునా అంబెడ్కర్ ను అవమానించిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అత్యధికసార్లు సవరించి జై భీమ్ జై సంవిధాన్ అంటూ కొత్త నాటకానికి తెరదీస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి మండల నాయకులు తోడేటి గట్టయ్య, తడగొండ శ్రీనివాస్, పెద్ది బీరయ్య,గనంతుల పరశురామ్, కడారి జనార్దన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థిరంగా రిజిస్ట్రేషన్ల ఆదాయం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ల్లో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,43,426 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు పూర్తికాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్చి చివరి నాటికి 1,38,729 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తక్కువగా జరిగినా ఆదాయం మాత్రం పెరిగిం ది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,697 డాక్యుమెంట్లు త క్కువగా రిజిస్ట్రేషన్ అయ్యాయి. అత్యధికంగా నల్లగొండ, సూర్యాపేట, యాదగిరిగుట్ట, దేవరకొండ ప్రాంతాల్లో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఆ తరువాతి స్థానాల్లో చౌటుప్పల్, భువనగిరి, బీబీనగర్, కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి ఉమ్మడి జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో ఆస్తుల క్రయవిక్రయాలు మందకొడిగానే సాగాయి. హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ప్రభావం చూపింది. ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్న వెంచర్లపై ఆస్తుల కొనుగోలుదారుల్లో నమ్మకం సన్నగిల్లడంతో ప్లాట్ల కొనుగోలు కొంత మేర తగ్గింది. వెంచర్లకు అన్ని అనుమతులు ఉన్నాయా? చెరువు శిఖంలోనిదా? ప్రభుత్వ భూమినా? అసైన్డ్‌ల్యాండ్‌లో వెంచర్లు చేశారా? అని ప్రజలు ఆలోచించడంతోపాటు, ఆరా తీయడం పెరిగింది. ప్లాట్ల కొనుగోలుకు ఒకటికి రెండు సార్లు ఆలోచించి జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ల ధరలు పెరగడం కూడా కొనుగోళ్లపై ప్రభావం చూపింది. ప్రభుత్వం మార్కెట్ వ్యాల్యూను కూడా పెంచింది. దీంతో స్టాంప్ డ్యూటీ పెరగడంతో ఆస్తుల కొనుగోలుదారులు అటూ కొనుగోళ్లకు ఇటూ రిజిస్ట్రేషన్లకు ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలో మున్ముందు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను బట్టి కొనుగోళ్లు పుంజుకునే అవకాశాలు ఉన్నాయి. లేఅవుట్‌లు చేసే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అక్రమ లేఅవుట్లా? సక్రమమా? అని అధికారులు ఎప్పడికప్పుడు తేల్చిచెబితే రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రజలకు పూర్తిస్థాయి నమ్మకం ఏర్పడే అవకాశం ఉంది. కానీ, సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రజలకు నమ్మకం కలగడం లేదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా ఈ ఏడాది రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం రెండు మూడు నెలల క్రితం వరకు పెద్దగా లేకపోవడం ఆస్తుల క్రయవిక్రయాలపై ప్రభావం చూపింది. కరువు ప్రభావంతో ప్రజల వద్ద డబ్బు లేకపోవడంతోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయింది. అయితే ప్రభుత్వం ఆ తరువాత 25శాతం రాయితీతో ఎల్‌ఆర్‌ఎస్ రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించడంతో చాలా మంది దీన్ని సద్వినియోగం చేసుకున్నారు. మరో నెల రోజుల పాటు రాయితీతో ఈ అవకాశం కల్పించడంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగనుంది.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీ ఇందిరాగాంధీ చౌరస్తా లో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని వారి చేసిన త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచులు కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం నాయకులు మహిళా అధ్యక్షురాలు పల్లవి, కటింగు రామ్మూర్తి ,కల్లెట్ల మారయ్య, పున్నా ధర్మేందర్, బీవ నపల్లి శేఖర్, పన్నాల లింగయ్య, గండూరి జనార్ధన్, మాస కృష్ణ, ఇరిగి శంకర్ ఇరిగి వెంకటేశం, ఇరిగి మల్లేశం, ఇడికూడ శ్రీను, యాదయ్య, కదారి ఆంజనేయులు,మల్లేష్,కిరణ్ ,నాగరాజు, జావిద్ ,నల్ల చంద్రయ్యా తదితరులు పాల్గొన్నారు

## అందరికి ఆదర్శం అంబేద్కర్..!

**ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్...!**

**తిమారెడ్డిపల్లిలో అంబేద్కర్ కు ఘన నివాళులు...!**



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేదర్కర్ అందరికి ఆదర్శ ప్రాయుడని ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ అన్నారు.సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నవాబ్ పేట్ మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,నాయకులు నాగిరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ఆయన అందరికి ఆదర్శప్రాయుడుగా నిలిచారని అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం, సామెల్, నవీన్ కుమార్, నాగరాజు, వెంకటేశం, వెంకటేశం జైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## రాంపూర్(కలన్) గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్)గ్రామంలో సోమవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాజు,ఉపాధ్యక్షులు పండరి,సంఘం సభ్యులు కృష్ణ,అంజి,విట్టల్,సాయిలు,మోహన్,రాజు,బలరాజు,లచ్చయ్య,త దితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ కు ఘన నివాళులు





### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో ఘనంగా వేడుకలు

మునుగోడు క్రైమ్ మిర్రర్ (ఏప్రిల్ 14) : మునుగోడు మండల కేంద్రంలో మునుగోడు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు గాదరి శరణార్ధి,గోలి చెన్నకేశవులు,గోలి మారయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్ లు సంఘం సభ్యులతో, గ్రామస్తులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళు లర్పించారు.. అనంతరం చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీ,బీసీ సంఘం, ఎమ్మార్పీఎస్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల నరసింహ,బొల్లు సైదులు,ముచ్చపోతుల శ్రీకాంత్, రెడ్డిమల్ల యాదగిరి,పెరుమాళ్ల ప్రణయ్ కుమార్,బెల్లపు బాల శివరాజు,పెరుమాళ్ల ప్రతాప్, పెరుమాళ్ల వెంకటేశ్వర్లు,కట్ట నరసింహ, ముచ్చపోతుల తరుణ్,గంగుల కృష్ణయ్య,మధు, లింగయ్య, పందుల మల్లేష్,పందుల భాస్కర్,రవి, దుబ్బ విజయభాస్కర్, పురుషోత్తం, తేజ వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.



## గట్టుప్పలలో ఘనంగా శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ స్తంభ(శంఖు) స్థాపన

**గట్టుప్పల, క్రైమ్ మిర్రర్:** మండల కేంద్రంలో ప్రముఖ ప్రాచీన దేవస్థానమైన శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో, సోమవారం దేవాలయ నిర్మాణానికి స్తంభ(శంఖు)స్థాపన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. తెల్లవారుజామున గణపతి పూజ,స్వస్తివాచనం, వాస్తుపూజ మరియు నవగ్రహపూజ,హోమాలు కీసరగుట్ట ఆగమ శాఖ ప్రధాన అధ్యాపకులు బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి గణపతి శర్మ, బ్రహ్మశ్రీ మాడ పాపయ్య శర్మ,శివ శ్రీ పురాణ మఠం శివానందం అయ్యవారు,బ్రహ్మశ్రీ మాడ సుధాకర్ శర్మ,బ్రహ్మశ్రీ మాడా వెంకటరమణ శర్మ,శివశ్రీ పురాణమఠం విద్యాసాగర్ అయ్యవారు,బ్రహ్మశ్రీ పాల పవన్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వేదమంత్రాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకొని నవధాన్యాలను సమర్పించి తీర్థ ప్రసాదాలు తీసుకుని స్వామివారి అనుగ్రహం పొందారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులను సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలకు



శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు యిడం శ్రీనివాస్,అధ్యక్షులు యిడం భాస్కర్,యిడం వెంకటేశం,మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం,మాజీ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, జెల్ల షణ్ముఖి, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం,మాజీ ఎంపీటీసీ చెరిపెల్లి భాస్కర్,జెల్ల సూర్యకాంత్,దోర్నాల అంజయ్య,దోర్నాల నరేందర్, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుండ్రపల్లిలో అంబేద్కర్ జయంతి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న,డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో (చౌరస్తా)వద్ద కురుపాటి గణేష్ అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, కొరిమి ఓంకారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చండూరు మండలం, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుజా ఉద్దీన్, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికొండ ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు బుషిపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు...



# అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన యోధుడు అంబేద్కర్...!

**నవాబ్ పేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళర్పించిన ఎమ్మెల్యే...!**

**అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాప్రభుత్వం...! చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!**

**క్రైమ్ మిర్రర్ /వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నవాబ్ పేట్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ మహనీయుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ప్రభుత్వాలు అందిసున్న పాలన, పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విలువలు, సూత్రాలు ముఖ్య కారణమ య్యాయన్నారు. సామాజిక పరిస్థితులను బేరీజు వేసుకొని అంబేద్కర్ రాజ్యాంగ రచన చేయడం జరిగిందన్నారు.ఇతర దేశాలతో పోల్చుకుంటే మనది భిన్నమైన రాజ్యాంగమన్నారు.బడుగు, బలహీన, పేద,నిరుపేద వర్గాల ఉన్నతికి వీలు కలిగేలాగా ఎంతో విపులంగా రాజ్యాంగాన్ని రచించారన్నారు.భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప సామాజికవేత్తే కాకుండా ఆర్థికవేత్తగా, న్యాయనిపుణుడిగా దేశానికి విశిష్ట సేవలందించారన్నారు.మహిళల హక్కులు, సాధికారిత,విద్యపై ఆయనకు ఉన్న అవగాహన ఎంతో కీలకమన్నారు.ఒక మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబం,ఆ సమాజం తప్పక అభివృద్ధి సాధిస్తుందన్న అంబేద్కర్ ఆశయాలు



మనం భవిష్యత్తు తరాలకు అందించాల్సి ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఎక్ మామిడి గ్రామ సమీపంలో సాహెబ్ హుస్సేన్ దర్గా ఉర్సులో దర్గాని సందర్శించుకొని,దట్టీని సమర్పించి ముస్లీం సోదరుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో దళిత అవార్డు గ్రహీత శివరాజ్,మాజీ సర్పంచులు రఫి,రత్నం,నాయకులు మల్లా రెడ్డి, దేవయ్య,నర్సింలు, జంగయ్య, రాంచంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం, కుల నిర్మూలన కోసం పోరాడిన మహా యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**భువనగిరి, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** తన జీవితాంతం సామాజిక సమానత్వం కోసం, కుల నిర్మూలన కోసం పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా తెలిపారు. మహనీయుడి బాటలో మనమంతా పయనించి నేటికీ కొనసాగుతున్న కులరక్కసిని కూకటివేళ్లతో పెకలించటానికి అందరం ఐక్యంగా కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సంఘ సంస్కర్తగా, మహిళా హక్కుల ఛాంపియన్ గా , కార్మికుల చట్టాలను రూపొందించి కార్మికులకు అండగా నిలిచాడని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కులంతోపాటు హిందూ వాదాన్ని , మనువాదాన్ని వ్యతిరేకించారని అన్నారు. కులాన్ని, కులదోంతర్లను నిలబెట్టిన బ్రాహ్మణవాద వ్యవస్థకు వ్యతిరేకంగా వారు రాజిలేని పోరాటం చేశారని తెలియజేశారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత దళితుల ఇతర బలహీన వర్గాలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. భారతీయ సంస్కృతి పేరుతో ఆధిపత్య కుల



సంస్కృతిని ప్రజలపైన రుద్దాలనె కుట్రలను కొనసాగిస్తున్నారని విమర్శించారు. హైందవం ఉన్నంత కాలం కులవ్యవస్థ, అస్పృశ్యత ఉండి తీరుతాయని దాని ఉక్కుపిడికి నుంచి బయటపడినప్పుడు మాత్రమే దళితులు విముక్తి చెందుతారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పారని వారి స్ఫూర్తితో మనువాదాన్ని, మతోన్మాదాన్ని వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, కొండపురం యాదగిరి, బొల్లేపల్లి కిషన్, రవి, మైసయ్య, కృష్ణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ లో చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన హొప్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్) :** హొప్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కెపిహెచ్బి రోడ్ నెంబర్ 1 లో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గత రెండు సంవత్సరాలుగా కేపీహెచ్బీ లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తూ ఉన్నామన్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని పాదాచారులు వాహనదారుల కోసం చల్లటి తాగునీటితోపాటు మజ్జిగ, ఆరంజ్ జ్యూస్ పంపిణీ చేయడం జరుగుతుందని హొప్



హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు తెలిపారు. ఈ చలివేంద్రం మే 31వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ చలివేంద్రం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మోహన్ కుమార్, వలవల నాయుడు, తోలేటి బాలాజీ, మెండ వెంకట్, వాసు, శివ చౌదరి, వర్ధనేని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన జుక్కల్ ఎమ్మెల్యే

**పిట్లం క్రైమ్ మిర్రర్:** రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోమవారం పిట్లం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....దేశ ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు.దేశానికి ఆయన అందించిన సేవలు నిరుప మానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు.అనంతరం మార్దండ గ్రామంలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పిట్లం అంబేద్కర్ సంఘం సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం పుల్లెంల మరియు గుండ్రపల్లి గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి, ఆయన ఆశయాలను తుంగలో తొక్కిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు సముచిత గౌరవం దక్కేలా చేయడంతో పాటు, ఆయన ఆశయాలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తోంది ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు ,పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు నకిరేకంటి లింగస్వామి గౌడ్ , బూతరాజు శ్రీహరి ,బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్ రెడ్డి , జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధం , సామ వెంకట్ రెడ్డి, కళ్లెం సురేందర్ రెడ్డి , భూతరాజు స్వామి, యువ మోర్చా జిల్లా నాయకుడు సోమ శంకర్ ,నాయకులు పల్లెగోని చంద్రమౌళి , బిజెపి మండల నాయకులు శివర్ల యాదయ్య ,చెరుకు లింగయ్య ,జెట్టి యాదయ్య , నలపరాజు యాదగిరి ,మాదగోని వెంకన్న ,ఇరిగి శివ ,శ్రీ ఐతగొని శ్రీనివాస్ , గుండెబోయిన దిలీప్ ,పులిజాల రవీందర్, ముక్కాముల సైదులు,నకిరేకంటి రఘు గౌడ్,బోయపల్లి సత్తయ్య పాల్గొన్నారు.





**ఉప్పరపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం -హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చండీ హోమం, ప్రత్యేక పూజలు**

**గండిపేట్:(క్రైమ్ మిర్రర్):** ఉప్పరపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండే చండీ హోమం, ఆలయ శుద్ధి కార్యాచరణలు, మరియు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. అనంత శాంతి కోసం నిర్వహించిన చండీ హోమంలో బ్రాహ్మణులు వేద మంత్రో చ్చారణలతో భక్తులకు ఆధ్యాత్మిక తరతమ్యాన్ని కలిగించారు. కళ్యాణోత్సవంలో శివపార్వతుల విగ్రహాలను శాస్త్రోక్తంగా అలంకరించి, వివాహ ఉత్సవం మాదిరిగా తిలక వేయడం, వధూవరుల ఆహ్వానం, పాణిగ్రహణాది కార్యాచరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి శ్రీ వీరాంజనేయ భక్త సమాజం, గ్రామస్థులు, కల్యాణ మండపం సమీప కాలనీవాసులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తజనం హర్షాతిరేకంతో స్వామివారికి హారతులు ఇచ్చి కళ్యాణోత్సవాన్ని దివ్యంగా అభివర్ణించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన ప్రసాదాలు పంపిణీ చేయబడ్డాయి. అన్నదాన సేవలో వందలాది మంది భక్తులు పాల్గొని పునీతులయ్యారు. ఇలాంటి మహోత్సవాలు సమాజంలోని ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని, భక్తుల అనుభూతులకు ఇది ఒక ప్రత్యేక అనుభవంగా నిలిచిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి సభ్యులను భక్తులు అభినందించారు.

## బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్) :** పాఠశాలలకు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చల్లటి నీరు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర టెంట్ హౌస్, లక్ష్మి సాయి ఈవెంట్స్ వ్యవస్థాపకులు లక్ష్మణ్ యాదవ్, ప్రకాష్ ఆధ్వర్యంలో బాలానగర్ శోభన బస్ స్టాప్ వద్ద మజ్జిగ, చల్లని మంచి నీటి చలివేంద్రాన్ని ఫతేనగర్ కార్పొరేటర్ పండాలసతీష్ గౌడ్, బాలానగర్ ఎస్ఐ రామనారాయణతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ మేరకు కార్పొరేటర్, ఎస్ఐలు మజ్జిగ, మంచినీటిని ప్రజలకు అందించారు. అనంతరం కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో పెరిగే ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇబ్బంది పడకుండా సేవా సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్,మంగపేట :** మండలంలోని మోట్లగూడెం గ్రామానికి చెందిన రైతు యాలం నర్సింహారావు 20 ఎకరాలలో పంటను సాగు చేయగా ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంట నేలపాలు కావడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి వరంగల్ లోని ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా సోమవారం మోట్లగూడెంలో నిర్వహించిన అంత్యక్రియలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అంత్యక్రియలకు మృతుని భార్య లక్ష్మీకి రూ, 15000 నగదును ఆర్థిక సాయంగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు.అనంతరం మంత్రి సీతక్క చరవాణిలో మృతుడి భార్య లక్ష్మీతో మాట్లాడి ఆమెను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ పూజారి సమ్మయ్య ,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, మండల ప్రచార కార్యదర్శి ఎర్రగాని సురేష్, గ్రామ అధ్యక్షుడు తాతినేని హరికృష్ణ,పార్టీ సీనియర్ నాయకులు బాసరు కాని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**?? నర్సింహారావు మృతి బాధాకరం-మంత్రి సీతక్క**

రైతు యాలం నర్సింహారావు మృతి బాధాకరమని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని



రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి నర్సింహారావు కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఇప్పటికే నర్సింహారావు హాస్పటల్ ఖర్చులను ప్రభుత్వమే చెల్లించిందని అంత్యక్రియలకు కూడా ఖర్చుల నిమిత్తం కొంత నగదును అందజేసినట్లు తెలిపారు.

# పేదల పెన్నిధి అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన దిశాలి బాబాసాహెబ్ అంబేద్కర్

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్) :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన దిశాలి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని దయారు గూడ, బాలానగర్ పై జంక్షన్ లలో గల అంబేద్కర్ విగ్రహాలకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అంబేద్కర్ రథయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, ఎస్ ఐ



రామక్రిష్ణ, మేకల రమేష్, సింగూరి పాండు, మేకల సుదర్శన్, సంజీవ రావు, అనిల్ కుమార్, మేఘనాథ్, బచ్చలి హరి, పోతురాజు యాదగిరి, శివ చౌదరి కృష్ణవేణి, జ్యోతి, పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిల్వర్ మనీష్ కుమార్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్) :** రాజ్యాంగ నిర్మాత బి అర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిల్వర్ మనీష్ కుమార్ అన్నారు. సోమవారం ఆల్విన్ కాలని డివిజన్ మైనారిటీ అధ్యక్షులు, పాస్టర్ రెవ ఎమ్ రాజు ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి వేడుకలను ఆల్విన్ కాలని డివిజన్ మహంకాళి నగర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు, మనీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిల్వర్ మనీష్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు న్యాయం జరుగుతోందని అన్నారు. అంబేద్కర్ ఆశలను ప్రతి ఒక్కరు ఆచరణలోకి తీసుకోవాలని అన్నారు.



# కూకట్ పల్లి వై జంక్షన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ఆచరణలో పెట్టాలి**

**అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని విమర్శిస్తే సహించేది లేదు**

**కేంద్ర మాజీ మంత్రి సర్వే, శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని వై జంక్షన్ వద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన నివాళి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు సర్వే సత్యనారాయణ, కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ఆచరణలో పెడితే, ప్రతి మానవుడు మహనీయుడిగా ఎదగవచ్చన్నారు. న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్తగా, భారత రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్‌కు జయంతి సందర్భంగా మనం చేసే నివాళి అంటే...ఆయన కలలను నెరవేర్చే సంకల్పం తీసుకోవడమే అని పేర్కొన్నారు. శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేవుడిలా ఉండే మనుషుల్లో ఓ మహాత్ముడన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వలనే నేడు దేశంలో ఒక వ్యవస్థ పని చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని అడ్డగోలుగా విమర్శించడం సరికాదని, రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడినప్పుడు, బీజేపీ నేత అమిత్ షా అంబేద్కర్ పేరు ప్రస్తావించకుండా రాముడి పేరుతో మతపరంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. మతాలను సమానంగా గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఏఎంసీ సభ్యుడు ఫణీంద్ర కుమార్, రాజశేఖర్ రెడ్డి, దళిత ఐక్య వేదిక సభ్యులు ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల సత్యనారాయణ, వి. బాబ్జి, దేవసహాయం, రేష్మ నాయుడు, పొడుగు అప్పారావు, అంబేద్కర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అంబేద్కర్ విగ్రహాలకి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంబేద్కర్ భారతీయ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, దళిత హక్కుల పోరాట యోధుడు నేటి స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన లెక్కలేనన్నిసేవలను గౌరవించటానికి అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటామని అన్నారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికత కోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తన జీవితంలో ఎక్కువ భాగాన్ని అణగారిన వర్గాల కోసం సాధికారత, ఆందోళనలకు అంకితం చేశారని, దేశంలోని ప్రతీ పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, మానవతా విలువలు నేర్పిన మహనీయుడని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించటం భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డా. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని అన్నారు. దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందని, మత రాజకీయాలను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీదే కీలక పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు అదిముల్ల రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడిమెట్ల రమేష్, డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మేకల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము వినయ్, ఎల్లేష్ యాదవ్, రఘు నాథ్, నరసింహ యాదవ్, హేమంత్, శేఖర్ గజానంద్, మేకల నర్సింగ్ రావు, కృష్ణ వేణి, అనిల్, కట్టా నర్సింగ్ రావు, కలికోట శంకర్, రవి స్టీవెన్సన్, కర్కే నిఖిల్, టింకు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డా.బిఆర్ అంబేద్కర్ యువత ఆదర్శంగా తీసుకోవాలి

**బాలానగర్, ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్) :** డా.బిఆర్ అంబేద్కర్ కలలు కన్న సమ సమాజం స్థాపనకు దేశంలోని ప్రతీ ఒక్కరు ఆయన మార్గంలో నడవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బాలానగర్ లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని అన్నారు. సోమవారం బాలానగర్ శోభనా బస్ స్టాప్ లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో యువత నడవాలని పిలుపు నిచ్చారు. ఉన్నత చదువును అభ్యసించి మంచి మార్గంలో యువత నడవాలని కోరారు. దళిత సంక్షేమ సంఘంకు రూ.50 వేల నగదును ఈ సందర్భంగా సభాముఖంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, దళిత నేతలు గజానంద్ శేఖర్, జెల్లా శివ తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మణికొండలో ఘనంగా వేడుకలు

**గండిపేట్: (క్రైమ్ మిర్రర్)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం రోజున భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ మణికొండ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషుల తరపున మణికొండ మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రదేశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నెక్నంపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల వద్ద 'జై భీం' నినాదాలతో పండుగ వాతావరణాన్ని తలపించేలా ప్రారంభమైన ఈ కార్యక్రమం, పుప్పలగూడ పరిధిలోని పైపులైన్ రోడ్డులో గల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎదురుగా, మణికొండ పరిధిలోని మర్రిచెట్టు కూడలి వద్ద, శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద, శివపురి కాలనీ కూడలిలో ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు శ్రీ సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ ఇచ్చిన మార్గదర్శకత్వం మనకు స్ఫూర్తి. సామాజిక సమానత్వం, విద్య, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం యువతలో కొత్త చైతన్యం నింపుతుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీద నరేందర్, బొమ్మ ఉపేందర్ నాథ్ రెడ్డి,అందె లక్ష్మణరావు, సంఘం శ్రీకాంత్, బొడ్డు శ్రీధర్, సుమనాలిని, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలి

**బీజేపీ మండల అధ్యక్షులు ఇటకాల జాన్ రెడ్డి**

**మాడుగులపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు ఇటకాల జాన్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని మండల ఎస్సీమోర్చ అధ్యక్షులు దాసరి నాగరాజు ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు... అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జాన్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రాయుడని కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత ఆశయ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మకంటి నరసింహ గౌడ్, మండల నాయకులు రాచకొండ దశరథ, గుడుగుంట్ల శ్రీనివాస్, వేముల లక్ష్మణ్, దారమల్ల నాగరాజు, బోలగాని ప్రభాకర్ గౌడ్, బాల్నే కృష్ణారెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, రాజవరపు గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు..



# భవన ఋషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం




**గండిపేట్: (క్రైమ్ మిర్రర్ ) :** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం ప్రారంభం. నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31వ తేదీ వరకు భావన ఋషి కాలనీలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో ఈ శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిర కరపత్రాన్ని తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ నేత, కార్యదర్శి కాశిగారి యాదగిరి నేత, సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ నేత మాట్లాడుతూ, "ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ అవగాహన అత్యంత అవసరం. ఈ శిబిరం ద్వారా యువతలో నైపుణ్యాన్ని పెంచడం, ఉపాధి అవకాశాలను మెరుగు పడతా య్యానారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయి," అని తెలిపారు. కాశిగారి యాదగిరి నేత మాట్లాడుతూ, "ఈ శిక్షణ శిబిరం గ్రామీణ యువతకు టెక్నాలజీ పరిజ్ఞానం అందించాలనే లక్ష్యంతో నిర్వహించబడుతోంది. ప్రాథమిక కంప్యూటర్ కోర్సులతోపాటు, డాస్, విండోస్, ఎంఎస్ ఆఫీస్, ఎంఎస్ కో-పైలట్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇది ఉద్యోగ అవకాశాలకు బలమైన అడ్డంగా నిలుస్తుంది," అని వివరించారు. శిబిరంలో టైప్‌రైటింగ్, డాస్, విండోస్, నోట్‌ప్యాడ్, వర్డ్‌ప్యాడ్, ఎంఎస్ పెయింట్, ఎంఎస్ ఆఫీస్, ఎంఎస్ కో-పైలట్, బ్రౌసింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన సూచనలు, బేసిక్ 'సి' కోర్సులు నేర్పబడతాయి. తరగతులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా జరుగుతాయి. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, "విద్యా సేవలో యువతను ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ శిక్షణ శిబిరం ఒక ముఖ్యమైన అడుగు. ఖరీదైన కంప్యూటర్ కోర్సులను ఉచితంగా అందించడం మా కృషికి నిదర్శనం," అన్నారు. సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఈ శిబిరం ద్వారా గ్రామీణ యువత టెక్నాలజీకి దగ్గరవుతుంది. నైపుణ్యం పెరిగితే ఉద్యోగ అవకాశాలు తలుపుతట్టడం ఖాయం," అన్నారు. మానవ సేవే మాధవ సేవ ప్రతినిధి హేమలత మాట్లాడుతూ, "సేవా దృక్పథంతో చేస్తున్న ఈ శిక్షణ శిబిరం యువత భవిష్యత్తుకు బలమైన బాటవేస్తుంది. చదువుతో పాటు నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశంగా ఇది మారాలి," అని అన్నారు. ఈ శిబిరానికి ఏప్రిల్ 20వ తేదీ నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయి. ఆసక్తి ఉన్నవారు 9666222759, 8520908740, 7075364515 నెంబర్లను ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సంప్రదించవచ్చు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సామల యాదయ్య నేత, బండారి యాదగిరి నేత, ఇప్పాలపల్లి చిరంజీవి నేత, గంజి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయుడు

### .రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్



**మద్దిరాల క్రైమ్ మిర్రర్:** మద్దిరాల మండలం గుమ్మడవల్లి గ్రామంలో అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు వర్గాలకు యావత్తు జాతికి నిత్య స్ఫూర్తి ప్రదాత కోట్లాదిమంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటిన భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఆ మహాదేవుడు విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతిని దేశ ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు 1891 ఏప్రిల్ 14వ తేదీన భీమ్ రాంజీ అంబేద్కర్ జననం అంబేద్కర్ తల్లిదండ్రులు రాంజీ మాలోజి సత్పాల్ మధ్యప్రదేశ్ లోని బ్రిటిష్ సైనిక స్థావరం ఆయన జన్మస్థలం తల్లిదండ్రులు 14 సంవత్సరం లో సంతానం ఆఖరి వాడుగా జన్మించాడు ఆయన ఆ రోజుల్లో అంటరాని కులంలో మహార్ జన్మించాడు మొదట్లో ఈయన ఇంటిపేరు సంభవాడే కార్ కాగా కృష్ణ జి అంబేద్కర్ అనే ఉపాధ్యాయునికి ప్రీతిపాత్రుడుగా ఉన్నందువలన అంబ వాడే కారణం అంబేద్కర్ గా మార్చారు ఆనాటి నుండి భీమ్రావు రాంజీ అంబేద్కర్ గా పేరు స్థిరపడింది అంబేద్కర్ తండ్రి బ్రిటిష్ సైన్యంలో సైనిక ఉద్యోగి కావడం తొ బొంబాయికి కాపురం మారింది దీంతో అంబేద్కర్ తల్లిదండ్రుల సంరక్షణలో మంచి క్రమశిక్షణతో పెరిగిన బాలుడు అంతేకాదు బాల్యం నుండే మంచి మేధావి చురుకైన విద్యార్థిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఈ కార్యక్రమం యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపేంద్ర వెంకన్న , శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ తోట రమేష్ ,చెవిటి నరసింహ, హమీద్, యాకుబ్, చెవిటి సురేష్, వల్లాపు అశోక్, సలీం, పప్పుల చంద్రయ్య, వినోద్ ,అందేం శోభి, జలగం మహేష్,యూవ చైతన్య యూత్ అధ్యక్షులు దిలీప్ కుమార్, ఉపాధ్యక్షులు సతీష్ , యూత్ సభ్యులు వెంపటి శ్రీనివాస్, జీడీ వెంకన్న, గడ్డం శివ, గడ్డం స్వామి,గడ్డం సందీప్, కొండగాడుపుల నాగరాజు, కొండగాడుపుల శేఖర్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మే ప్రజా పాలనకు దిక్సూచి



### పార్లమెంటరీ కాంగ్రెస్ నేత కోవ్వూరి పురుషోత్తం రెడ్డి,,,,!

**క్రైమ్ మిర్రర్ :కొందుర్గు::** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలోమరియు రేగడిచిల్కమర్రి గ్రామం లోఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్లమెంటరీ కాంగ్రెస్ నేత కోవ్వూరి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి, అంబేద్కర్ జీవిత చరిత్ర విద్యార్థులు చదువుకొని సమసమాజ నిర్మాణం కోసం, విద్యాభివృద్ధి కోసం, దేశం కోసం పాటుపడాలి అన్నారు ఆయన భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన కీర్తి శిఖరం, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్న

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువతరం పోరాడాలని అన్నారు భారత అత్యున్నతమైన చట్టసభలలో జనాభా ప్రాతిపదికదామాషా పద్ధతిలో రిజర్వేషన్ అమలు చేయాలనికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెచప్పుడు అంబేద్కర్

### మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మిర్యాలగూడ:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మిర్యాలగూడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ రాజ్యాంగ నిర్మాత భారత జాతికి గొప్ప నాయకుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో కుల వివక్ష అంటరానితనం రూపు మార్చడానికి అనేక విధాల కృషి చేస్తున్న వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో ప్రజలందరికీ సమాన వాటా కావాలి అంటే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉంటేనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని బడుగు బలహీన వర్గాల అందరికీ ఓటు హక్కు అందేలా కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మారం శ్రీనివాస్,అంజి గౌడ్, దాసరాజు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు...



## రహీం టెక్ జోన్ ఆన్లైన్ సర్వీసెస్ ప్రారంభం

**-టెక్ జోన్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న**



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** నేలకొండపల్లి మండల కేంద్రంలో కూసుమంచి రోడ్డులో రహీం టెక్ జోన్ ఆన్లైన్ సర్వీసెస్ ని నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలకొండపల్లి మండల వాసులకు ఖమ్మం వెళ్లకుండానే ఆర్టీవో సంబంధించిన అన్ని సర్వీసులు అందించాలన్నారు. టెక్ జోన్ నిర్వాహకులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు టెక్ జోన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు షేక్ రహీం షేక్ యాసిన్లు మాట్లాడుతూ ఇంటర్నెట్ సర్వీస్ జిరాక్స్ ఆన్లైన్ అప్లికేషన్ తో పాటు అన్ని రకాల ఆర్టీవో సర్వీసులు వాహన రిజిస్ట్రేషన్ లైసెన్స్ వాహన ఇన్సూరెన్స్ రోడ్డు టాక్స్ వాహన ఫైనాన్స్ అన్ని సర్వీస్ లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ మెంబెర్ ఎండి వాజిద్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య మండల మైనార్టీ సెల్ నాయకులు ఖాజా మియా బోదులబొండ సొసైటీ చైర్మన్ అనంతు కాశయ్య బోదులబండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెకోల నాగార్జున అహ్మద్ (ఆర్ఎంపి) అడ్వకేట్ రహీం మీసా నాగేశ్వరరావు లింగరాజు పలు ప్రజాసంఘాల నాయకులు గ్రామ పెద్దలు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది: టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్



**క్రైమ్ మిర్రర్ మల్కాజ్ గిరి::** అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పేర్కొన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వడాయి గూడెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ భారతీయ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, దళిత హక్కుల పోరాట యోధుడు నేటి స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశంలోని ప్రతీ ఒకరికి స్వేచ్ఛ, సమానత్వం, మానవతా విలువలు నేర్పిన మహనీయుడని అన్నారు. దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు నేటితరం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కళ్లెం కృష్ణ గౌడ్, రాజేందర్,ఉపేందర్ రెడ్డి, నాయుడు, జక్కుల చంద్రయ్య, బబ్బూరి సురేష్ గౌడ్, సుమన్ గౌడ్, నీలాంజనేయులు, గుండు రవి, ఆమని, ఎమ్మార్పీఎస్ నాయకులు కోట యాదయ్య,చంద్రశేఖర్, స్వామి, లచ్చయ్య, నరేష్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యతిరేకమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

**-పలువురు వక్తల డిమాండ్**




**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** వక్ఫ్ సవరణ చట్టం కేవలం మైనార్టీల పై మాత్రమే కాదు ఇది భారత రాజ్యాంగం పైన దాడి వంటిదని పలువురు వక్తలు తీవ్రంగా విమర్శిస్తూ రాజ్యాంగ వ్యతిరేకమైన ఈ వక్ఫ్ సవరణ చట్టం ను వెంటనే ఉప సంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పరిషత్ సెంటర్ లో వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగం ప్రజాస్వామ్యం కు తీరని విఘాతాన్ని కలిగించే చర్యగా పేర్కొంటూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రకటిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పిస్తూ తమ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ బాధ్యులు మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మీ మాట్లాడుతూ ఇది కేవలం ముస్లిం మైనార్టీ లకు మాత్రమే సంబంధించిన విషయం కాదని మీ అందరికీ సంబంధించిన విషయ భారత రాజ్యాంగం ప్రకారం భారత ప్రజాస్వామ్య విధానాల ప్రకారం ఒకరి హక్కులను విఘాతం కలిగించే చర్య చేపట్టడం అంటే వారి హక్కుల పై దాడి చేయడమే అని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్టాన్ని ఉప సంహరణ చేసుకునే వరకు తమ ఉద్యమం తమ పోరాటం శాంతియుతంగా సామరస్యంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ రైతుల చట్టాలను ఏ విధంగా రద్దు చేశారో అదేవిధంగా ఈ వక్ఫ్ చట్టాన్ని కూడా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విభజన రాజకీయాలకు తెర లేపే క్రమంలో ఈ చట్టం ను ప్రవేశపెట్టారని ఈ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసేంతవరకు తాము విశ్రమించమని స్పష్టం చేశారు. సిపిఎం నాయకులు వై. విక్రమ్ మాట్లాడుతూ ముస్లిం సోదరుల పక్షాన వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా తమ మద్దతు ఉంటుందని తెలిపారు. బూటకపు రాజకీయాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఇలాంటి రాజకీయాలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవు పలికారు. సిపిఐ నాయకులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ వక్ఫ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు వారి పోరాటాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు వారి న్యాయమైన పోరాటానికి కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త న్యాయానికి నిపుణులు మహమ్మద్ అసద్ మాట్లాడుతూ వక్ఫ్ పై యు పీ ఐ ప్రభుత్వ హాయంలో చేసిన సవరణ ల విషయంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అవాస్తవం తో కూడి ఉందని ఆరోపించారు. ఇది ముస్లింల వ్యతిరేకత తో పాటు రాజ్యాంగం ప్రజాస్వామ్యం పై పాషవిక దాడి వంటిదని విమర్శించారు. శాంతియుతంగా సామరస్యంగా ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు సూచించిన విధంగా తమ ఆందోళన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని అన్ని మసీదుల బాధ్యులు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా సభ్యులు పార్టీల నాయకులు ఇతర సంఘాల ముస్లిం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సుమారు గంట పాటు జరిగిన ఈ నిరసన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు నివ్వకుండా ప్రశాంతంగా జరగడం పట్ల పలువురు పలువురు అభినందనలు ప్రకటించారు. భవిష్యత్తులో కూడా జరగబోయే ఉద్యమాలు, పోరాటాలకు ఇదే విధమైన స్ఫూర్తితో అంకిత భావంతో సంఘీభావం పలకాలని ఆకాంక్షించారు. కాగా ఈ కార్యక్రమంలో సిపిఎం కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ జబ్బార్ చోటేబాబా షేక్ అబ్దుల్ రషీద్ ఖమర్ షౌకత్ అలీ అశ్రఫ్ లక్ష్మీనారాయణ ముఫ్తీ రవ్వుఫ్ ఐలే హదీస్ నాయకులు అజారుద్దీన్ ఆ హసన్ ఐలే సున్నత్ నాయకులు ఖాద్రి జే ఐ హెచ్ నాయకులు ఖలీల్ అహ్మద్ ఖాన్ జమీల్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గత ఫిబ్రవరి నెలలో 5 వ తరగతి కి నిర్వహించిన గురుకులం ప్రవేశ పరీక్షలో విపంచి ఫౌండేషన్ ద్వారా గుండ్రాంపల్లి,బోయగుబ్బ ,వెల్లంకి తుమ్మల గూడెం,బ్రాహ్మణ వెళ్ళెంల గ్రామాలలో నిరుపేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ మరియు ఉచిత ఆన్లైన్ కోచింగ్ 40 రోజులపాటు ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ఈ ప్రవేశ పరీక్షలో 16 మంది విద్యార్థులు వివిధ గురుకులాలలో సీట్లు పొందడం జరిగింది ..ఈ సందర్భంగా గురుకులం లో సీట్లు పొందిన విద్యార్థులకు గుండ్రాంపల్లి లోని విపంచి ఫౌండేషన్ కార్యాలయం లో సీట్లు పొందిన విద్యార్థులకు డిక్షనరీలు ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు సరియయిన విద్యా వసతులు అందించే ప్రయత్నం లో బాగంగా నిరుపేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని 40 రోజుల పాటు ఉచిత ఆన్లైన్ కోచింగ్ ఇవ్వడం ద్వారా 16 మంది విద్యార్థులు సీట్లు పొందడం సంతోశమని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమం లో నకిరేకంటి సతీశ్ ,పబ్బతి సిద్దార్థ ,టి. మానస ,సయ్యద్ అమీషా,యం నిఖిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎస్ సి ఆర్ పి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఓల్డ్ నేరెడ్మెట్ లోని ఎస్ సి ఆర్ పి సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని ప్రతి యేట ఒక పండగల నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజకీయ వ్యూహకర్త అజయ్ మారుతి రావు ముందుకు వచ్చి అణగారినవర్గాల అభివృద్ధికై కృషి చేస్తున్న సొసైటీ సభ్యులను సన్మానించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న డాక్టర్ రమేష్ ను ప్రభుత్వం దళిత రత్న అవార్డుతో సత్కరించిందని తెలిపారు. ఎస్సీ ఆర్ పిసొసైటీ మరియు శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ డాక్టర్ రమేష్ సన్మానించారు. అంబేద్కర్ భవన్ నుంచి ఆనంద్ బాగ్ వరకు భారీఎత్తున ర్యాలీ గా వెళ్ళి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు, అనంతరం ఓల్డ్ నేరెడ్మెట్ అంబేద్కర్ భవన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆనంద్ బాగ్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సరైన ఏర్పాట్లు చేయని కారణంగా మల్కాజిగిరి డీసీ రాజు పై ఆగ్రహం వ్యక్తం చేశారు, కనీసం మంచినీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అని వెంటనే ప్రభుత్వం స్పందించి మల్కాజిగిరి డీసీ రాజుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# అందరికీ ఆదర్శం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్

### డాక్టర్ ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత





**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయకులు అన్నారు.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని తోపుచర్ల గ్రామంలో భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ను ఉద్దేశించి వారు మాట్లాడారు.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శం అని కొనియాడారు..

### 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం

భారత రాజ్యాంగ నిర్మాత జన్మదినం సందర్భంగా భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ టీంకి డాక్టర్ ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట టీచర్ వల్లపు దాస్ సతీష్ రాచూరి వెంకన్న వల్లపుదాస్ ప్రతాప్ పాల్గొన్నారు..

# కెఆర్ఆర్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ






**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,మాడుగులపల్లి:** ఈ ఫంక్షన్ హాల్ ఇక్కడ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, ఈ ఫంక్షన్ హాల్ వల్ల నిరుపేదలకు కూడా యజమాన్యం చేయూతనివ్వాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.. సోమవారం నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని గురప్పగూడెం క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన కెఆర్ఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారికి ఫంక్షన్ హాల్ యజమాని కట్ట రామ్ రెడ్డి, కుటుంబ సభ్యులు పూల బొకేతో ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించారు.. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ....ఈ ఫంక్షన్ హాల్ ఇక్కడ పరిసర ప్రాంతాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, ఈ ఫంక్షన్ హాల్ వల్ల నిరుపేదలకు కూడా యజమాన్యం చేయూతనివ్వాలని, వ్యాపారం సమృద్ధిగా సాగి మరో మెట్టు ఎదిగేందుకు ఈ ఫంక్షన్ హాల్ వారికి తొలిమెట్టు కావాలని కోరారు.. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# మత్తును నియంత్రించడానికి డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర

### సైకిల్ యాత్రను ప్రారంభించిన డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్




**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ మత్తును నియంత్రించడానికి డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను నిర్వహించడం జరిగిందని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని పుట్టపాక గ్రామం నుండి ఈ సైకిల్ యాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పై యువత చెడు మార్గాలకు వెళ్తూ మద్యానికి గంజాయి మత్తుకు పాటుపడుతూ ప్రాణాలను కోల్పోతున్నారని ఇలాంటి వాటిని నియంత్రించడానికి ఈ సైకిల్ యాత్రను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయితే గోని విజయ్, గడ్డం వెంకటేష్, దొంతగొని అమరేందర్,ఎండి సలీం, రత్నం, శ్రీకాంత్,దుబ్బాక జగన్, బోదాస్ నరేష్, నత్తి నరేష్, గాజుల మహేష్,జోకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి :కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** భారత రాజ్యాంగం రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, ఇందిరా నెహ్రు నగర్,మిర్జాలగూడ తదితర ప్రాంతాలలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళు లర్పించిన రాజ్ కుమారి అల్వాల్

**నల్లకుంట, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో డాక్టర్ స్వామి అల్వాల్ అపరాజిత్ కూతురు రాజ్ కుమారి అల్వాల్ అధ్వర్యంలో సోమవారం డా.బీఆర్ అంబెద్కర్ 134వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసిన రాజ్ కుమారి ,చందన అల్వాల్,డాక్టర్ రాజా సార్. రాజ్ కుమారి అల్వాల్ మాట్లాడుతూ డబ్బు, అధికారం ,కులం, మతం అన్ని రంగాల్లో పెత్తనం చెలాయిస్తున్న నేటి పరిస్థితుల్లో అంబెడ్కర్ ఆశయాలను మరింత నిబద్ధతతో అమలు చేయాల్సిన అవసరాన్ని చెబుతున్నాయి.రాజకీయాలు వ్యాపారంగా మారిపోయాయి. పార్టీలు పేద ,బడుగు, బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే గుర్తిస్తున్న నేపథ్యంలో రాజనీతి దార్శనికుడు,బడుగుల ఆశాజ్యోతి, బహుజనుల దేవుడు బాబాసాహేబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను ,ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంద్రపు సుదర్శన్, యూత్ అధ్యక్షులు గౌటె గణేష్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు,రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహులు, సీనియర్ నాయకులు బాలకృష్ణ ,హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాచెర్ల అర్జున్, జిల్లా సీనియర్ నాయకులు కొత్త సంపత్, దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అందరికీ సమాన హక్కులు.





**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో** :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే సమాజంలో ప్రతి ఒక్కరూ సమాన హక్కులు, బాధ్యతలు, పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డీఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే తాను ఐఏఎస్ కాగలిగానని, అదేవిధంగా భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ను ఈరోజు నుండే అమలులోకి తీసుకు వస్తున్న సందర్భంగా ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయంతో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నిమ్న కులంలో పుట్టి ఎన్నో అవమానాలకు గురై, చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మరో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని, ప్రపంచ మేధావులలో ఆయన ఒకరని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఇన్చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ , నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ బీసీ సంఘ నాయకులు చక్రహరి రామరాజు, ఇతర నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.దఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీలు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# స్వేచ్ఛ సమానత్వం కోసం పాటుపడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** :బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్, బడంగ్ పేట్ లలో భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించి స్వేచ్ఛ సమానత్వం కోసం పాటుపడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అలాంటి మహనీయుని మనం ప్రతిరోజు స్మరించుకునే అవసరం ఉందని ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణను చట్టం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అడుగులు వేయడం జరిగిందని, అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన బిసి రిజర్వేషన్లు సైతం తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అనే విధంగా పరిపాలించడం జరుగుతుందని అన్నారు. ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగం మార్చే కుట్ర చేస్తున్న బిజెపి పార్టీపై మనందరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గుడెపు ఇంద్రసేన, నేనవత్ బాలు నాయక్ నాయకులు సుభాన్ యాదవ్, బలింగని జంగయ్య, క్యారగరి శ్రీధర్, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, టేకుల శశిధర్ రెడ్డి, పుట్టగల్ల జగన్, సుర్ణగంటి విజయ్, సిరిగని సాయి, టేకుల సుధాకర్ రెడ్డి, జెల్ల రమేశ్ గౌడ్, రాము గౌడ్, తిరుమల్, ఇక్కే శ్రీనివాస్, నిరుడు శ్రీరాములు, ఉమేష్, అమృత నాయుడు, మనోహర్, భాను తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

**మాడుగులపల్లి ఎస్ ఐ ఎస్ కృష్ణయ్య**



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో బాటసారుల దాహార్తిని తీర్చడం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల ఎస్సై ఎస్ కృష్ణయ్య అన్నారు.. సోమవారం మండలం పరిధిలోని చిరుమర్తి గ్రామంలో అమ్మానాన్న స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పేరం వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మండల ఎస్సై ఎస్ కృష్ణయ్య ప్రారంభించి, మంచినీరు, మజ్జిగను గ్రామ ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో గ్రామంలోని ప్రజలు వివిధ పనుల నిమిత్తం వెళ్తున్న క్రమంలో వారి దాహార్తిని తీర్చడం కొరకు అమ్మానాన్న స్వచ్ఛంద సంస్థ ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.. బాటసారుల దాహార్తిని తీర్చడం కొరకు ప్రతి ఒక్కరు ఈ విధంగానే కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ ఆలోచన విధానం కొనసాగిద్దాం,,,

**కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్**



**క్రైమ్ మిర్రర్:కొందుర్గ్::** కొందుర్గ్ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ తదనంతరంవారు మాట్లాడుతూ తరతరాల భవిష్యత్తుకై రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆ మహనీయుడు దార్శనికత వల్లే రాజ్యాంగంలో ఆర్టికల్ 3 పొందుపరచడం వల్లే ఇవ్వాళ మన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యింది అన్ని అన్నాడు.అంబేద్కర్ గారి అడుగు జాడలో నడుస్తూ,అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల ప్రజలు, కొందుర్గ్ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు